తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

మంగళవారం 5 ఆగస్టు 2025 | పేజీలు : 08

Follow :






## కమిషనర్ ఆదేశాలతో కూల్చివేస్తాం.. :

### మణిహారిక, టీపీఓ, నార్సింగి మున్సిపాలిటీ

మరికొన్ని రోజుల్లో అక్రమ నిర్మాణాలను కూల్చివేసి మీడియా గ్రూపులో పోస్ట్ చేస్తాం. ముఖ్యంగా కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డితో చర్చించి ఆయన ఆదేశాలతోనే అనుమతులు లేని షెడ్ల నిర్మాణాలను కూల్చి వేస్తాం.





# 111 జీవోకు తూట్లు!



## అనుమతుల్లేకుండా అక్రమ షెడ్ల నిర్మాణాలు

- మున్సిపల్ అధికారులు, టౌన్‌ప్లానింగ్ సిబ్బందిపై సర్వత్రా విమర్శలు
- నార్సింగిలో సర్కారు ఖజానాకు భారీగా గండి
- ఖానాపూర్ వట్టి నాగులపల్లిలో అంతులేని అక్రమ కట్టడాలు
- భారీ ఫంక్షన్ హాళ్ల నిర్మాణాలు చూసి నివ్వెరపోతున్న స్థానికులు

**రాజేంద్రనగర్, ఆగస్టు4 (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం జంట జలాశయాలైన హిమాయత్ సాగర్, ఉస్మాన్‌సాగర్ పరిధిలో అనుమతుల్లేని అక్రమ షెడ్ల నిర్మాణాలు, అతి పెద్ద కన్వెన్షన్ హాళ్లు, బహుళ అంతస్తుల కట్టడాలు శరవేగంతో సాగుతున్నాయి. ప్రధానంగా 111 జీవో పరిధి ఖానాపూర్ వట్టినాగులపల్లిలో ఈ వ్యవహారం జోరందుకున్నాయి. నిబంధనలకు తూట్లు పొడుతూ నార్సింగి మున్సిపాలిటీ అధికారులే వీటికి వంతపాడుతున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. టౌన్‌ప్లానింగ్ అధికారులు తూతూమంత్రంగా నోటీసులు జారీచేసి, ఆ తర్వాత వెనుక నుంచి ప్రోత్సహిస్తున్నట్టూ తెలుస్తోంది.

**మొదటి దశలోనే అడ్డు కట్ట వేయాల్సిన అధికారులు**

కాసుల కక్కుర్తితో యథేచ్ఛగా అనుమతులకు మంగళం పాడుతున్నారు. వట్టి నాగులపల్లి ఖానా పూర్‌లో 111 జీవోలో షెడ్లు, బహుళ అంతస్తుల భవనం, పదుల ఎకరాల్లో టెన్నిస్ కోర్ట్, ఎన్ కన్వెన్షన్‌లు, ఫంక్షన్ హాళ్లు భారీగా వెలుస్తున్నాయి. 111 జీవోలో జంట జలాశయాల నీరు కలుషితం కాకుండా ఎలాంటి వాణిజ్య వ్యాపార నిర్మాణాలూ, బహుళ అంతస్తుల నిర్మాణాలూ కట్టొద్దని ఆంక్షలున్నా యి. కానీ పెద్దమొత్తంలో ముడుపులు తీసుకొని అధికారులు మౌనంగా ఉంటున్నారని మున్సిపాలిటీ ప్రజలు, విపక్ష నేతలు ఆరోపిస్తున్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధే లక్ష్యంగా నార్సింగ్ మున్సిపాలిటీ, బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్, శంషాబాద్ మున్సిపా లిటీని జిహెచ్ఎంసిలో విలీనం చేస్తే జిహెచ్ఎంసికి భారీ ట్యాక్స్ చెల్లించాల్సి వస్తుందని రియల్టర్ వ్యాపారులు భావించారు. దీంతో అనుమతులు లేకుండానే భారీ బహుళ అంతస్తుల నిర్మాణాలు, ఫంక్షన్ హాళ్ళు, షెడ్ల నిర్మాణాలకు పెద్దమొత్తంలో ముడుపులు అందిం చి నిర్మిస్తున్నారని తెలుస్తోంది. మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో ఓ నూతన ఫార్మ్ హౌస్‌కు అనుమతులు లేవని సీజ్ చేసి, ముడుపులు ముట్టగానే టౌన్ ప్లానింగ్ అధికారులు సీజ్ తొలగించారని విశ్వస నీయ సమాచారం. అదేవిధంగా నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఓ వాణిజ్య వ్యాపార సంస్థకు షెడ్డు అనుమతుల్లేకున్నా భారీగా ముడుపులు తీసుకొని రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని, వాణిజ్య సముదాయం, అనుమతిలేని షెడ్ నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతు న్నాయి. 111 జీవోలో కేవలం జి ప్లస్ టు అనుమతులే. కానీ అందుకు అదనపు అంతస్తులకు ఒక్కో రేటు చొప్పున లక్షల్లో చేతివాటం ప్రదర్శిస్తూ మున్సిపాలిటీ ఖజానాకు భారీగా గండికొడుతున్నారని అధికారులు, టౌన్ ప్లానింగ్ సిబ్బందిపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నా యి. ముడుపులు చెల్లించిన రియల్టర్లు తమకు అడ్డు అదుపు లేకుండా రెచ్చిపోతున్నారని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులను సిడిఎంఏ, విజిలెన్స్ అధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి 111 జీవోలో అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించి అక్రమ షెడ్డు నిర్మాణాలను, బహుళ అంతస్తుల భవనం నిర్మాణాలను కూల్చివేయాలని మున్సిపాలిటీ ప్రజలు కోరుతున్నారు.

## జిల్లా కలెక్టర్‌ని కలిసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**నిజాంపేట్ ఆగస్టు 4( జనం సాక్షి) :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆద్వర్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరిని సోమవారం మర్యాదపూర్వకంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఎండోస్మెంట్ ల్యాండ్స్, కమ్యూనిటీ హాల్స్, బాచుపల్లిలోని కౌసల్య కాలనీ లో ల్యాండ్ కబ్జా గాజులరామారంలోని టీఎస్ఐఐసి ల్యాండ్స్ , దుండిగల్ మున్సిపాలిటీ, బహదూర్ పల్లి, డి. పోచంపల్లి, కైసర్ నగర్, నిజాంపేట్, బాచుపల్లి డబల్ బెడ్ రూమ్స్ లలో అంగన్‌వాడీ కేంద్రం, బస్తీ దవాఖాన, చౌకదారుల దుకాణాలు , నీటి సమస్య వంటి పలు సమస్యలపై కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి , మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పిఆర్సిని వెంటనే ప్రకటించి అమలు చెయ్యాలి

- కేజీబీవీ టీచర్‌లకు కనీస వేతన స్కేల్‌ను అమలు చెయ్యాలి
- తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 4 (జనం సాక్షి) :** నూతన పిఆర్సి ని వెంటనే అమలు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తపస్ సభ్యత నమోదు కార్యక్రమంలో భాగంగా మాడ్గుల మండలంలోని వివిధ పాఠశాలలో సభ్యత అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేజీబీవీ టీచర్లకు ఎస్ఎస్ఏ ఉద్యోగులకు కనీస వేతన స్కేల్ వర్తింపజేయాలని సమ్మె కాలపు వేతనాలు వెంటనే చెల్లించాలని పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏలతో పాటు పెండింగ్ బిల్లులు చెల్లించాలని నూతన పిఆర్సిని అమలు చేయాలని ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ మాడ్గుల మండల శాఖ ప్రధాన కార్యదర్శి చీర వెంకటేష్, మండల గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పున్న రమేష్, జిల్లా భాద్యులు విజేందర్ గుప్త, మండల భాద్యులు రవీందర్ రెడ్డి కవిత మేడం, చంద్ర కళ మేడం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాల్సిన బాధ్యత అధ్యాపకులదే

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**మోమిన్ పేట ఆగస్టు 4, జనంసాక్షి :**
విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశించారు. సోమవారము వికారాబాద్ మండలం లోని ప్రభుత్వ జూనియర్కళాశాలను ,మరియు మోమిన్ పెట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.కళాశాల లోవిద్యార్థులు ఉండే తరగతి గదులను కలెక్టర్పరిశీలించారు. విద్యార్థులకు బోధనా విధానం పై పూర్తి వివరాలు అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల తో మాట్లాడుతూ ఏ ఏ సబ్జెక్టు జరిగాయి ,పోర్షన్ ఎంతవరకు పూర్తి అయినదని విద్యార్థులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. లెక్చరర్స్ కు సంబంధించిన హాజరు రిజిస్టర్ని పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నిమౌళిక వసతులతో పాటు విద్యా బోధనా ఉండాలన్నారు.కళాశాల లలో పెండింగ్ పనులు వుంటే త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరము మోమిన్పేట్ పశువైద్య శాలను తనిఖి చేసారు. పశువైద్య సిబంది ఒక్కరే ఉన్నందున ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్. కార్యాలయములో బయోమెట్రిక్ ఏర్పాటు చేయుటకు సంబంధిత అధికారికి ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్. శంకర్ నాయక్, వికారాబాద్ ఎం పి డి ఓ వినయ్ కుమార్, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ రావు,మోమిన్ పేట్ ఎంపీడీఓ విజయలక్ష్మి, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఆశీర్వాదం తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో ఒక్క దరఖాస్తు కూడా రాలేదు

## వచ్చిన దరఖాస్తులపై శ్రద్ధ తీసుకోకపోవడమే కారణమా?

**మర్పల్లి ఆగస్టు 4 (జనంసాక్షి) :** ప్రజావాణి కార్యక్రమం పై ప్రజలకు నమ్మకం లేకుండా పోయింది. మండల కేంద్రంలో ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో గత ఐదు వారాల నుండి ఒక దరఖాస్తు కూడా రాలేదు. దీనికి కారణం మండల ప్రజలకు ప్రజావాణి కార్యక్రమం పై అవగాహన లేకపోవడమే దీనికి కారణమని కొందరు ఆరోపిస్తున్నారు. వచ్చిన దరఖాస్తులపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుపోవడం కూడా మరో కారణం మనీ, ప్రతి గ్రామంలో ప్రజావాణి కార్యక్రమం పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రజావాణి కార్యక్రమానికి మండల స్థాయి అధికారులందరూ హాజీరై వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చూడాలని కార్యక్రమంపై ప్రజలకు నమ్మకాన్ని పెంచాలని పలువులు అభిప్రాయపడుతున్నారు.

# హనుమాన్ దేవాలయం అభివృద్ధికి రూ.2 లక్షల విరాళం

## ముడిమ్యాల్ సొసైటీ ఛైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి



**చేవెళ్ల,అగస్టు 4 (జనంసాక్షి) :** దేవాలయం అభివృద్ధిలో భాగస్వాములు కావడం చాలా సంతోషంగా ఉందని ముడిమ్యాల్ పీఏసీఎస్ ఛైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి తెలిపారు. సోమవారం ముడిమ్యాల సహకార సంఘం ఛైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి తన పుట్టిన రోజును పురస్కరించుకుని చేవెళ్ల మండల పరిధిలోని దేవరంపల్లి గ్రామంలోని నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయం అభివృద్ధికి రూ.2 లక్షల 1000, అలాగే తంగడ్పల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం నిర్మాణం కోసం రూ.51 వేలు అందించారు. అలాగే న్యాలట గ్రామంలోని అగాపే సంపూర్ణ సువార్త సంఘం నూతన భవనం నిర్మాణం కోసం రూ.1,60,000 విరాళం వేర్వురుగా నిర్వహకులకు ఆయన అందజేశారు. ఈసందర్భగా ఆయన మాట్లాడుతూ... దేవాలయం నిర్మాణంలో తన వంతు పాత్రగా విరాళం అందించడం ఆనందంగా ఉందన్నారు. దీంతో గ్రామస్తులు, నిర్వహకులు ప్రతాప్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

## మోమిన్ పెట్ ఎంపీడీవోకు కేసారం గ్రామస్తుల ఫిర్యాదు



**మోమిన్ పేట ఆగస్టు 4 (జనం సాక్షి) :**
వికారాబాద్ జిల్లా మోమిన్పేట్ మండల పరిధిలోని కేసారం గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని కేసారం గ్రామస్తులు సోమవారం మోమిన్ పెట్ ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. కేసారం గ్రామ పంచాయతీకి సంబంధించిన ఆస్తిని గుర్తుతెలియని వ్యక్తులు కూల్చి వేసి స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన ప్రభుత్వ ఆస్తిని స్వాధీనం చేసుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆస్తిని కాపాడుతామని ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంపీ ఓ యాదగిరి, పంచాయతీ కార్యదర్శి రవి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గ్రామస్తుల సమాచారం మేరకు ప్రభుత్వ ఆస్తిని కాపాడుకుంటామని ఎంపీడీవో గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసి స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేసుకునే వారిపై చెట్టరీత్యా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఎంపీడీవోను కోరారు. ఈ కార్యక్రమంలో కేసారం మాజీ ఉపసర్పంచ్ కిష్టయ్య, జి మైపాల్, లాయక్ అలీ, ఆగమయ్య, మహమ్మద్ అబ్బాస్, ఇఫాయత్, గ్రామస్తులు తతలు పాల్గొన్నారు.

# యువత స్వయం కృషితో ఎదగాలి

## ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ ఛైర్మెన్ కంబాల పెల్లి గుర్నాథ్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 4 (జనం సాక్షి) :**
ఇబ్రహీంపట్నం మున్సిపల్ లో తూలేకలన్ గ్రామానికి చెందిన గడలసాయి హనుమాన్ బార్బర్ షాపును ప్రారంభించిన ఇబ్రహీం పట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత స్వయం కృషితో ఎదగాలని యువత ఉపాధి అవకాశాలు పేంచుకోవాలని అన్నారు. యువత చెడు మార్గంలో నడవకుండా ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చిన రాకున్నా ఉపాధి అవకాశం పెంచుకోవాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పర్టీ మండల్ అధ్యక్షులు జడల రవిందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ ,కాంగ్రెస్ పర్టీ గ్రామ అధ్యక్షులు కోడూరి పాండు, కాంగ్రెస్ నాయకులు శశాంక్ రెడ్డి, అచ్చన రమేష్ తదితరులు పాల్గొన్నారు.






# కుక్కలతో భయం భయం

## పట్టించుకోని మున్సిపల్ అధికారులు

**శంకర్ పల్లి ఆగస్టు 04 (జనంసాక్షి) :**
శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని పలు కాలనీలలో కుక్కల బెడద తీవ్రంగా ఉండడంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహనాలపై వస్తున్న వారికి ఎదురుగా పైకి ఎగబాకుతుండడంతో వాహనదారులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.సంగారెడ్డి రోడ్డు వెంబడి , మరియు వివేకానంద నగర్ కాలనీ తదితర కాలనీలలో కుక్కలు ఎక్కువగా ఉండడంతో పిల్లల తల్లిదండ్రులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారులతో పాటు కాలనీలలోని రహదారులు వెంబడి కూడా అక్కడక్కడ చెట్టకుప్పలు పేరుకుపోవడంతో పాటు చికెన్ మటన్ దుకాణాలు అధికంగా ఉండడంతో కుక్కల సంఖ్య విపరీతంగా పెరుగుతుంది. కాలనీలలో చిన్నపిల్లలు బయటకు తిరగాలంటే తల్లిదండ్రులు ఎక్కడ తమ పిల్లల్ని కాటేస్తాయెా అనే భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఒక ఇంట్లో కింది అంతస్తులు కుక్క ఈనడం తో భయంతోస్తుల వారిని ఎవరిని కిందికి రానివ్వకుండా కింద ఉన్న వారిని పైకి వెళ్లకుండా బౌ బౌ అంటూ భయపెట్టడంతో వారం రోజులపాటు ఆ ఇంట్లో అద్దెకు ఉండేవారు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మునిసిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన వారు ఈరోజు రేపు అంటూ వారం రోజులపాటు కాలం గడిపారని అప్పట్లో ఆరోపణలు వెలువేత్తాయి. ఇప్పటికైనా సమస్య మున్సిపల్ అధికారులు శంకర్పల్లి మున్సిపల్ పరిధిలో కుక్కల బారి నుండి కాపాడాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

### కుక్కలు వాహనాలకు ఎదురుగా రావడంతో ఇబ్బంది

**వెంకటేశం వివేకానంద నగర్ కాలనీ**
మేము ఉండే కాలనీలో కుక్కల సంఖ్య విపరీతంగా ఉంది. అక్కడే ఓ పాఠశాల ఉండడంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు కూడా భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు మా ఇళ్ళ నుంచి మార్కెట్కు గాని బయట గాని వాహనాలపై వెళ్తుంటే ఎదురుగా వచ్చి మొరుగుతున్నాయని, కొందరు వాహనాలపై నుంచి కిందపడి గాయాలు కూడా అయ్యాయని తెలిపారు. మా ఒక్క కాలనీ కాకుండా ప్రధాన రహదారి వెంబడి ద్విచక్ర వాహనాలపై వెళ్లాలంటే ఎక్కడి నుంచి కుక్కలు వచ్చి తమపై దాడి చేస్తాయన్ననే భయాందోళన వ్యక్తం అవుతుంది. మున్సిపల్ అధికారులు కుక్కల బారి నుంచి ప్రమాదాలు జరగక ముందే తగు చర్యలు తీసుకోవాలి.

# ఎస్సీ బాలికల కళాశాల హాస్టల్ వెంటనే ప్రారంభించాలి

**ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్**




**చేవెళ్ల, ఆగస్టు 04 (జనంసాక్షి) :** ఎస్సీ బాలికల కళాశాల హాస్టల్ వెంటనే ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్సీ స్కూల్, బాలికల వసతి గృహాన్ని సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ మాట్లాడుతూ... విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడిచిన నేటికీ కళాశాల ఎస్సీ బాలికల హాస్టల్ ను ప్రారంభించకుండా ఎస్సీ స్కూల్ బాలికల హాస్టల్‌లో కళాశాల విద్యార్థులకు వసతి కల్పించాలని అన్నారు. కళాశాల హాస్టల్ ప్రారంభించని హాస్టల్ వార్డెన్‌ను, ఏఎస్‌డబ్ల్యూఓ వెంకట్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కలెక్టర్‌ను డిమాండ్ చేస్తుందన్నారు. చేవెళ్ల నియోజకవర్గం ఎస్సీ నియోజకవర్గ అయినప్పటికీ ఎస్సీ కళాశాల బాలికల హాస్టల్ కు సొంత భవనం లేకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. నూతనంగా చేవెళ్ల మండల కేంద్రంలో నూతన లైబ్రరీ నిర్మిస్తున్నారు కానీ, ఎస్సీ కళాశాల బాలికల హాస్టల్ భవనం ఎందుకు నిర్మించడం లేదని సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారులను స్థానిక ప్రజాప్రతినిధులను ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది, వెంటనే ఎస్సీ కళాశాల హాస్టల్ భవనం నిర్మించాలన్నారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల నాయకులు పవన్ కుమార్, రాము, రిషి పాల్గొన్నారు.

# రేషన్ కార్డు నిరుపేద కుటుంబాలకు అండ

- **పెద్దేముల్‌లో151మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ నాయక్**



**పెద్దేముల్ ఆగస్టు 04(జనంసాక్షి) :** రేషన్ కార్డులు నిరుపేద కుటుంబాలకు అండ అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ నాయక్ అన్నారు.సోమవారం పెద్దేముల్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆవరణంలో నూతన రేషన్ కార్డుల మంజూరు పత్రాల పంపిణీ చేశారు. పంపిణీ చేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ నాయక్.సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దేముల్ గ్రామని 151 నూతన రేషన్ వచ్చాఅన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం నిరుపేద సంక్షేమానికి పెద్ద పీఠం వేస్తుందని తెలిపారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరడంలో రేషన్ కార్డులే ప్రామాణికంగావిలుస్తాయని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో అర్హులైన వారి నుండి రేషన్ కార్డు దరఖాస్తులు సేకరించి క్షేత్రస్థాయిలో విచారించి అర్హులైన పేదవారికి ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేసిందన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని ఈ సందర్భంగా తెలిపారు. రేషన్ కార్డు కుటుంబానికి గుర్తింపు దాంతోపాటు సీఎంఆర్ఎఫ్. ఆరోగ్యశ్రీ వంటి,అనేక పథకాలకు రేషన్ కార్డు ఉపయోగం పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. టీపిసిసి మైనారిటీ రాష్ట్ర కన్వీనర్ రియాజ్, డీసీసీ ఉపాధ్యక్షుడు ఎల్లా రెడ్డీ, మండల అధ్యక్షుడు గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, మహిళా కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షురాలు శోభరాణి, తాండూర్ ఏఎంసి వైస్ చైర్మన్ జితేందర్ రెడ్డి, ఇందిరమ్మ కమిటి సభ్యులు విద్యాసాగర్, షబ్బీర్, గ్రామ కమిటి అధ్యక్షుడు నర్సింలు, మాజి వార్డు సభ్యులు ఫాయజ్, మల్లేశం, కోటపల్లి ఏఎంసీ డైరెక్టర్ ఇక్బాల్, నాయకులు ఆనందం చారి, మినహజ్, మాజి మార్కెట్ కమిటి చైర్మన్ బుజ్జమ్మ, మాజి సర్పంచ్ ఎర్ర బాలప్ప, శంకర్ నాయక్, కోళ్ల గోపాల్, లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దేశభక్తిని చాటి కాలనీకి సింధూర్ ఎన్‌క్లేవ్‌గా నామకరణం

**ప్రజల సమస్యలు నా బాధ్యతగా భావిస్తా : కొప్పుల నర్సింహ్మా రెడ్డి**




**హయత్ నగర్, ఆగస్టు 04 (జనం సాక్షి) :** మన్సూరాబాద్ డివిజన్‌లో దేశభక్తిని చాటుతూ, ఎల్‌పిటి పక్కనున్న అన్ని హై రేంజ్ అపార్ట్మెంట్లకు కలిపి "సింధూర్ ఎన్‌క్లేవ్" ఎల్బీనగర్ నియోజకవర్గంలోనే గౌరవనామం ఇవ్వడం ద్వారా ప్రాంతీయ గౌరవాన్ని మరింత పెంచారని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి, బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డిలు స్వయంగా నామకరణోత్సవాన్ని సింధూర్ ఎన్‌క్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక వాసులు పరిసర ప్రాంత సమస్యలపై వినతిపత్రాన్ని అందజేయగా కార్పొరేటర్ స్పందించి "ప్రజల సమస్యలు నా బాధ్యతగా భావిస్తానని వాటి పరిష్కారంలో నా వంతు కృషి తప్పకుండా చేస్తానని వారు ధీమా వ్యక్తం చేశారు. "ఇది దేశ భక్తికి ప్రతీకగా నిలిచే ముందడుగు అంతఃకరణ శుద్ధితో ప్రతి విషయంలో స్థానికులకు అండగా ఉంటానని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింధూర్ ఎంక్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అనంత రాములు, ఉమామహేశ్వర్ రెడ్డి, విజయసారథి, రాజగోపాల్ రెడ్డి, నరేందర్ రావు, మచ్చగిరి, చంద్రశేఖర్, సతీష్ రెడ్డి, నాగార్జున, డివిజన్ బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



**అభయ అంజనేయ సహిత నవగ్రహ ప్రతిష్ఠా మహెూత్సవంలో పాల్గొన్నా కొలన్ హన్మంత్ రెడ్డి.**

**నిజాంపేట్ ఆగస్టు 4( జనం సాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి శ్రీ వరసిద్ధి వినాయక, అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీ హెూమ్స్ కాలనీ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అభయ అంజనేయ సహిత నవగ్రహ ప్రతిష్ఠా మహెూత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొలను హనుమంత రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు సుఖ:సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్య క్రమంలో మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, ఎంఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, ఎన్ఎంసి మహిళ అధ్యక్షురాలు ఇందిరా, మహిళ జనరల్ సెక్రటరీ యశో ద కమిటీ సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఏఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా

# ఫలహారం బండి ఊరేగింపు



**శేరిలింగంపల్లి, ఆగస్టు 4 (జనంసాక్షి) :** ఆషాడ – శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రంలో బోనాల జాతర మహెూత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం విధితమే. ప్రపంచ స్థాయిలో విశిష్ట స్థానాన్ని తెలంగాణ సంస్కృతి ఆపాదించుకుందంటే అందులో ప్రధానమైన అంశంగా బోనాల జాతరను పరిగణలోకి తీసుకోవచ్చు. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే బోనాల జాతర కార్యక్రమాన్ని తెలంగాణ ప్రాంతంలోని ప్రతి ఊరు, ప్రతి పల్లె, ప్రతి వీధి, ప్రతి వాడ ఎంత వైభవంగా నిర్వహించుకోవడంతోపాటు రక్తసంబంధీకులను, ఇంటి ఆడపడుచులను, అయినవారిని ఇంటికి పిలిపించుకొని వేడుకలు అట్టహాసంగా నిర్వహించుకోవడంతోపాటు అమ్మవారి ప్రసన్నం కోసం యాటల బలి, తొట్టెల ఊరేగింపు, పోతరాజుల అదఘట్టనలు బోనాల జాతరకు ప్రత్యేక ఆకర్షణగా చెప్పుకోవచ్చు. అమ్మవారికి ఇష్టమైన ఆషాడ మాసంలో, తదనంతర శ్రావణమాసంలో గ్రామదేవత అమ్మవారికి బోనం మొక్కులను నైవేద్యంగా సమర్పించి అమ్మవారి కృపకు పాత్రులవుతుండడం, ఇందుకు తగ్గట్టుగానే అనేక కుటుంబాలలో కోరిన కోరికలు ఈడేరి వచ్చే ఏడాది మరింత వైభవంగా బోనాల జాతర మహెూత్సవాన్ని నిర్వహించడం తెలంగాణ అత్యున్నత సంస్కృతికి, ప్రత్యేకతకు గొప్ప నిదర్శనం. ఈ క్రమంలో శ్రావణమాసాన్ని పురస్కరించుకొని ఏఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రేవంత్ ముదిరాజ్ నేతృత్వంలో లింగంపల్లి విలేజ్ లో సోమవారం అమ్మవారికి పలహారం బండి ఊరేగింపు కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించడం విశేషం. అలహారం బండికి సంబంధించి ప్రత్యేక అలంకారాలు, పోతురాజుల అదగట్టలలో, భారీ డిజె లు, స్థానికుల కోలాహలం మరింత శోభను అందజేయడం గమనార్హం. ఈ సందర్భంగా పార్టీలకతీతంగా రాజకీయ నాయకులు, వివిధ కాలనీల అసోసియేషన్ ప్రతినిధులు, శేరిలింగంపల్లి జర్నలిస్టులు భారీ సంఖ్యలో హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించి కృపకు పాత్రులు అయ్యారు.

## మోత్కూర్‌లో శివలింగానికి ప్రత్యేక పూజలు

**దేవాలయ కమిటీ చైర్మన్ రాజేశ్వరమ్మ**

**దోమ ఆగస్టు 4 (జనం సాక్షి) :** దోమ మండలం మోత్కూర్ గ్రామంలోని శివాలయంలో శివలింగం కు శ్రావణ సోమవారం సందర్భంగా అభిషేక పూజ చేసి గ్రామంలోని ప్రజలు సుఖ సంతోషాలతో కలిసిమెలిసి ఉండాలని ఆ పరమేశ్వరుని దీవెనలు అందరిపై ఉండాలని కోరిన దేవాలయ కమిటీ చైర్మన్ రాజేశ్వరమ్మ. ఈ పూజా కార్యక్రమంలో పురోహితులు శ్రీకాంత్, లింగయ్య, మొగులయ్య, అంజి, భక్తులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలి

**బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మండల ఎన్నికల ఇన్చార్జి బోసు పల్లి ప్రతాప్ రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్పల్లి అంజయ్య యాదవ్**



**యాచారం, జూలై 04 (జనం సాక్షి):** నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అనుగుణంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి బిజెపి కార్యకర్త ఇంటింటికి తీసుకెళ్లాలని బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మండల ఎన్నికల ఇన్చార్జి బోసు పల్లి ప్రతాప్, రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్పల్లి అంజయ్య యాదవ్ ఆన్నారు. బిజెపి మహాసంపర్కాభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల బిజెపి అధ్యక్షులు జరుప్ల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో మొండి గౌరెల్లి లో ఇంటింటికి బిజెపి ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షుడు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. అనంతరం బోసు పల్లి ప్రతాప్ అంజయ్య యాదవ్ ఇతర నాయకులు మాట్లాడారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి పేదవాడికి మేలు జరుగుతుందన్నారు. మోడీ ప్రభుత్వంతోనే గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమం మరింతగా విస్తరిస్తుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో బిజెపి జెండా ఎగిరేలా నాయకులు కార్యకర్తలు బిజెపి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు మండల ఎన్నికల కన్వీనర్ మేకల యాదగిరి రెడ్డి, మండల బిజెపి మాజీ అధ్యక్షులు తాండ్ర రవీందర్ సీనియర్ నాయకులు గోగికర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ 320సి నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం





- **పేదలకు 6 లక్షల విలువైన ఐరన్ బాక్స్, కుట్టు మిషన్లు పంపిణి**

**కాప్రా, ఆగస్టు 4 (జనం సాక్షి) :** ఆపదలో ఉన్న పేదలను గుర్తించి వారికి సేవలు అందిచడం నిజమైన లయనిజమని లయన్స్ క్లబ్ 320సి గవర్నర్ కొమ్మరెడ్డి ఇన్నారెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ 320సి డిస్ట్రిక్ట్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకార కార్యక్ర మాన్ని అట్టహసంగా నిర్వహించారు.లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడ్మెట్ అధ్వర్యంలో నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా 320సి క్లబ్ నూతన గవర్నర్ గా కొమ్మరెడ్డి ఇన్నారెడ్డి, మోదటి వైస్ డిస్టిక్ గవర్నర్ కల్లెం క్రిష్ణరెడ్డి, రెండవ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మందా సురేష్ కుమార్ క్యాబినేట్ కార్యదర్శిగా లయన్ జి రవికుమార్యాదవ్, క్యాబినేట్ కోషాధికారిగా లయన్ కిరస్కుమార్, క్యాబినేట్ కోఆర్డినేటర్ సంపత్ కుమార్ ప్రమాణం చేశారు. ఈకార్యక్రమంలో పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ రాజు మన్వాని, ఘట్టమనేని బాబురావు, ఇన్స్టాలేషన్ అధికారిగా లయన్ హరినాథ్బాలు నూతన క్యాబినెట్ ప్రమాణస్వీకారం చేయించారు. ఈసందర్భంగా నిరుపేదలకు 6 లక్షల రూపాయల విలువైన ఐరన్ బాక్సు, కుట్టు మిషన్లు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం క్లబ్ ప్రతినిదులతో కలసి వారు మొక్కలు నాటారు. ఈసందర్భంగా నూతన గవర్నర్ ఇన్నారెడ్డి మాట్లాడుతూ భాద్యతగా సామాజిక సేవ కార్యక్రమాలను ఆయన నవలను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరిస్తామని తెలిపారు. సేవ కార్యక్రమాలలో 320 గవర్నర్ ఇన్నారెడ్డి అధ్వర్యంలో ముందుండాలని అతిదులు సూచించారు. ఈ సంవత్సరంలో సేవ కార్యక్రమాలను మరింత విస్తుతంగా చేపడుతామని నూతన గవర్నర్ తెలిపారు. ఈకార్యక్రమంలో వివిద క్లబ్స్ కు చెందిన పీడిజిలు, జిల్లా గవర్నర్లు, పూర్వ జిల్లా గవర్నర్లు వెయ్యి మంది లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మాల బస్తీ అభివృద్ధికి రూ. 1.22 లక్షల నిధులు మంజూరు

- **కమ్యూనిటీ హాల్, గ్రేవ్ యార్డ్ నిర్మాణాలకు నిధుల మంజూరు పత్రాలను అందచేసిన రజితాపరమేశ్వర్**



**ఉప్పల్ ఆగస్టు 04 ( జనం సాక్షి):**
ఉప్పల్ డివిజన్ మాల బస్తీ అభివృద్ధికి మరో సారి భారీగా నిధులు మంజూరు చేయించినట్లుగా కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కమ్యూనిటీ హాల్ బ్యాలెన్స్ పనులకు కొరకు రూ.32 లక్షలు, ఎస్సీ, ఎస్టీ శ్మశాన వాటిక అభివృద్ధికి రూ.90 లక్షల నిధులు మంజూరు అయినట్టుగా చెప్పారు.కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి నిధుల మంజూరుకు సంబంధించిన ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధులు మంజూరు చేయించినట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తున్నట్టుగా చెప్పారు.అందులో భాగంగానే ఉప్పల్ మాల బస్తి కమ్యూనిటీ హాల్ మరియు గ్రేవీ యార్డ్కు సైతం నిధుల కేటాయింపు జరిగిందన్నారు. ఇదే తరహాలో ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో అభివృద్ధి పనులను చేపట్టినట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘు,సంజీవ, వెంకటేష్, రవి,నవీన్,శేఖర్, బాబురావు, రమేష్, హరిబాబు, బాల్‌రాజ్, నర్సింగరావు, పద్మారావు, రాజు, పద్మారావు, బాలు, సంతోష్, శ్రీనివాస్, నరేష్, ప్రభు,వర్ధన్,సుమన్, భాబి, రాజు కుమార్,హరి కృష్ణ,కృష్ణ,యాదయ్య ,ప్రభాకర్, ప్రశాంత్, భాను, మురళి, అభిలాష్, కన్నయ్య,పాల్గొన్నారు.

# ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ



**నిజాంపేట్ ఆగస్టు 4( జనం సాక్షి) :**
ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇన్చార్జి కొలను హను మంత్ రెడ్డి తెలిపారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 33వ , 31 వ డివిజన్లలో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి మంజూరు చేయించి సోమవారం శంకుస్థాపన కార్యక్రమంలో నిర్వహించగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రారంభించారు. అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎం.సి జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, బీసీ ఉపాధ్యక్షులు లక్ష్మణ్, 33 వ డివిజన్ అధ్యక్షులు పి ప్రభాకర్ రెడ్డి, బాలకృష్ణ, 31 వ డివిజన్ అధ్యక్షులు పితాని శ్రీనివాసరావు, నరసింహారావు, రాంచందర్ నాయక్, దాల్ నాయుడు, ఆటో శ్రీను, గౌస్ బాయ్, భుజంగ రెడ్డి, రాయుడు, వెంకట్ రెడ్డి, సరితా రెడ్డి., రాధా జ్యోతి, ధనలక్ష్మి, నవ్య బేకరీ, సత్యవతి, చిరంజీవి ,ఈశ్వర్, రాజు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# గ్రామం దాతలంటే భయమేస్తోంది

- **ప్రాణాలు పణంగా పెట్టి వాగు దాటుతున్న జనం**
- **లాలాపేట వాగును సందర్శించిన బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి**
- **వగుపై వంతెన నిర్మించాలని డిమాండ్**



కొందుర్గు జనంసాక్షి:
కొందుర్గు ఉమ్మడి మండలంలో కురిసిన భారీ వర్షానికి లాలాపేట వాగు ఉప్పొంగి వ్యవసాయ పనులకు వెళ్లిన రైతులు, వివిధ పనులపై ఊరు దాటి వెళ్లిన ప్రజలు ఇళ్లకు చేరుకోవడానికి ఇబ్బందిగా మారినటువంటి పరిస్థితి లాలాపేట, ఉమ్మెంతాల్ గ్రామాల మధ్య వాగు వద్ద కనబడుతోందని బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి అన్నారు. ఆకస్మికంగా వాగు పరివాహక ప్రాంతాన్ని సందర్శించి ఆయన అక్కడున్న రైతులు వాహనదారులతో మాట్లాడి వాగు ఉధృతి తగ్గిన తర్వాతే వాగు దాటాలని వారికి సూచించారు. కొందరు రైతులు సాహసం చేస్తూ ప్రాణాలు పణంగా పెట్టి ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు దాటడానికి ప్రయత్నిస్తున్న వారని దయచేసి అలాంటి సాహసాలకు పూనుకోరాదని వారికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి లాలాపేట, ఉమ్మెంతాల్ ప్రజల చిరకాల కోరిక బ్రిడ్జి పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వారితో పాటు కొందుర్గు మండల ఉపాధ్యక్షులు వడ్ల చంద్రశేఖర్ చారి, వెంకట్ రెడ్డి, అంజిరెడ్డి, భూపాల్ రెడ్డి, అంజయ్య తదితరులు ఉన్నారు.

# జిల్లా కలెక్టర్‌ని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**నిజాంపేట్ ఆగస్టు 4 (జనం సాక్షి) :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆద్వర్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ప్రజల సమస్యలపై కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కొలన్ హనుమంత్ రెడ్డి నేతృత్వంలో వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఎండోస్మెంట్ ల్యాండ్స్, కమ్యూనిటీ హాల్స్, బాచుపల్లిలోని కౌసల్య కాలనీలో ల్యాండ్ కబ్జా, గాజులరామారంలోని టీఎస్ఐఐసి ల్యాండ్స్, దుండిగల్ మున్సి పాలిటీ, బహదూర్‌పల్లి, డి. పోచంపల్లి, కైసర్‌నగర్, నిజాంపేట్, బాచుపల్లి డబల్ బెడ్ రూమ్స్ లలో అంగన్‌వాడీ కేంద్రం, బస్తీ దవాఖాన, చౌకదారుల దుకాణాలు, నీటి సమస్య వంటి పలు సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నూతన ఏపీఎంకు ఘన సన్మానం



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 4 (జనంసాక్షి) :** ఇబ్రహీంపట్నం మండలం నూతన ఏపీఎంగా బాధ్యతలు స్వీకరించిన సాంబ శివుడిని ఘనంగా సన్మానించిన మహిళా సంఘాల సభ్యులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త మహిళా సంఘాల ఏర్పాటు, దివ్యాంగుల సంఘాలు, వృద్ధాప్య సంఘాలు, ప్రభుత్వం సెర్ప్ ఆధీనంలో మహిళల అభివృద్ధికి కలసి పనిచేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల నేతలు సీసీలు, వివోఏలు రమాదేవి, బాలమణి, లత,శ్రీనివాస్, పర్వీన్, లలిత, అనురాధ, సునీత, మమత, జయలక్ష్మి పాల్గొన్నారు.

# శివాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు



**శామీర్ పేట (జనంసాక్షి) :**
శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయం లో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసంలో శివ కేశవులను ఎంతో నిష్టతో ఆరాధిస్తారు. ఇందులో భాగంగా శ్రావణ సోమవారం పురస్కరించుకొని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు గడియారం మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలను చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఎంతో భక్తిశ్రద్ధలతో స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం హారతి, మంత్రపుష్పం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.

# రంగారెడ్డి జిల్లా సిపిఐ నూతన కార్యదర్శికి సిపిఐ నాయకుల శుభాకాంక్షలు



**రాజేంద్రనగర్,ఆగస్టు4(జనంసాక్షి) :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా మూడవసారి నియమితులైన సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ని సోమవారం శంషాబాద్ లో సిపిఐ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సిపిఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, సిపిఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి అనంతరం గిరి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పేదలకు న్యాయం జరగాలని నిరుపేదలందరికి తెల్ల రేషన్ కార్డులు పింఛన్లు కాలనీలలో బస్తీల లో మౌలిక వసతులు మెరుగుపరిచే విధంగా అనేక ఉద్యమాలు చేసినటువంటి నాయకుడు మా జంగన్న అని అన్నారు ఇకముందు కూడా ప్రజా సమస్యలపై నిరంతరం సిపిఐ పార్టీ తరఫున జిల్లా సమితి పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలలో పాల్గొంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.యాదగిరి, కె.నరసింహారెడ్డి, ఎంఏ రియాజ్, మున్సిపల్ రంగం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రామావత్, సక్రునాయక్ ఏఐటియుసి శంషాబాద్ మండల కార్యదర్శి రాజు పాల్గొన్నారు.